# సగోత్రీకులు

### శ్రీ ప్రతాపరావు

"ఏమండోయి, మిమ్మల్నే, ఈ చాకిరీ అంతా నే చేయలేను."

"..............."

"ఏమిటి వినిపించికోరేం ?"

"ఏమిటి గోల ?"

"అవును నా మాటంటే గోలగానే ఉంటుంది మీకు."

"ఏం యిప్పుడే మొచ్చింది ?"

"ఈ గంపెడు చాకిరీ నేను చేయలేను."

"మీ కొకసారి, ఆయన కొకసారి, పిల్ల కొకసారి స్నానాలు, వడ్డనలు చేయలేను, బాబూ."

"మా నాన్నొక్కడేగా ఎక్కువ, మిగతాది నీకు సర్వకాలం ఉండేదేనయ్యే."

"ఒక్కరు చాలదేమిటి—అయినా ఆయనొచ్చి నప్పుడల్లా లేవాలి. ఇదంతా నావల్ల కాదు."

"ఆయన మా నాన్న. నన్ను పెంచి పెద్ద చేశాడు. చదువుచెప్పించాడు.

"ఏమిటండీ, మీకొక్కరికే చెప్పించినట్టు బాధపడతారు—మీ తమ్ములు లేరూ."

"ఉంటే ?"

"అయిందిగా యిక్కడ పదిరోజులు. ఎల్లకాలం యిక్కడే ఉంటే.....ఉం బాగానే వుంది."

"..............."

"ఏమిటండీ మాట్లాడరు. పిల్లలుగల సంసారం. మనం మాత్రం ఎన్నాళ్ళని నెత్తిని పెట్టుకోగలము—అయినా ఈ "సేవలు" నాకు చాతగావు. ముందుగా నే చెబుతున్నాను."

"అయితే ఏమంటావు ?"

"నేను అనేదేముంది? నేనంటే మాత్రం సాగుతుందా ?"

"ఆయనకు వినపడుతుంది. నెమ్మదిగా మాట్లాడు."

"ఆ, వినబడితే నష్టమేమిటి – మన పెళ్లినాడు చిన్న విషయానికంత గొడవ చేశాడే – ఏమని వచ్చాడండి ఆయన యిక్కడ తిష్టవేయడానికి !"

"................."

"ఏరికోరి తెచ్చుకున్నాడుగా రెండో కోడల్ని. ముద్దు మురిపెం తీరుస్తుంది. నేను ఎంతచేసినా మెప్పా, బండలా, – ఇక నావల్ల కాదు ఈచాకిరీ అంతాను."

"నువ్వు యింటికి పెద్దకోడలువి. మూలవిరాట్టువి. నువ్వే యిలాచేస్తే ఎలా ?"

"అవును లెండి. అందుకే యిట్టా తగలడ్డాను నేను. అందుకే గింజాట్రా అక్కడ కెడతాయి."

ఒక్క నిట్టూర్పు విడిచాడు సుందరం భార్య కెదురు చెప్పలేక.

మర్నాడుదయం పెద్దకొడుకుని పిల్చి రామయ్య పదిగంటలబండికి వెడుతున్నానని చెప్పాడు. కాదనలేక పోయాడు సుందరం.

రామయ్యవచ్చి మూడు రోజులయింది సత్యం యింటికి. "ఎప్పుడొచ్చారు" అని తప్ప మళ్ళీ మాటామంతీ జరగలేదు తండ్రీ కొడుకులమధ్య.

సాయంత్రం ఆఫీసునుంచి తిరిగొచ్చాడు సత్యం. ఎదురుగా సత్యం కొడుకొచ్చి,

"నాన్నా, తాతయ్య కొట్టాడు" అన్నాడు.

"ఎందుకు కొట్టాడు ?"

"ఊరికే నే నాన్నా."

"ఊరికే ఎందుకు కొడతానురా భడవా" అని అందుకున్నాడు రామయ్య.

"మరెందు కేమిటమ్మా!"

"చెప్పినమాట వినలేదు. అది తప్పుగాబట్టి కొట్టాను" అన్నాడు రామయ్య మనవణ్ణి దగ్గరకు తీసుకోబోతూ.

"పిల్లలు తప్పులుగాక ఒప్పులు చేస్తారేమిటి – యింత వయసొచ్చిన మనమే తప్పులు చేస్తుంటాము." అని కసురుకున్నాడు సత్యం.

"ఇంతకీ నువ్వనే దేమిట్రా?" అని అడిగాడు రామయ్య కొడుకుని.

"నువ్వేమి జోక్యం కలుగ జేసుకోకు. ఆ మూడు ముద్దలునోట్లో వేసుకుని కృష్ణరామ అని ఓమూల కూర్చో. "అన్నిటిలోనూ వేలెట్టద్దని కోరుతున్నా. అంతకంటే ఏమీలేదు."

"చంటాణ్ణి చిన్నదెబ్బ యిలా అందే తప్పొచ్చిందట్రా ?"

"ఇవన్నీ నీకెందుకు, నువ్వొక చోట పడుండక."

రామయ్య మాట్లాడ లేక పోయాడు. సత్యం భార్య,

"ఏమిటండీ అలా అన్నారు ? పాపం, మామయ్య చిన్నబుచ్చుకున్నారు." అందిలోపల గదిలో.

"యివ్వాళయిదయింది. రేపు యింకోటవుతుంది. ఆడదానికి. నీ కెనడిచ్చాడు పెత్తనం ఈ సలహా లివ్వడానికి. నువ్వు నోరుమూసుకు కూర్చో." తిరుగు జవాబు రాలేదు సత్యం భార్యదగ్గర నుంచి:

నాలుగో రోజు కల్లా చిన్నకొడుకు రామం యింట్లో ఉన్నాడు రామయ్య. రామయ్య చిన్నకొడుకు కింకా పిల్లా పాపా కలగలేదు.

రామం యిల్లు చిన్నది. రెండుగదులు,

(14-వ పేజీ చూడండి)

## ఆంధ్రా క్రాస్‌వర్డ్స్

### రాజమంద్రి

### క్రాస్‌వర్డ్ సొల్యూషన్ నెం 2

**అడ్డము :** 1 ఆంధ్రా క్రాస్ వర్డ్స్, 4 ముఖము 6 గందము 8 టిల్ల 9 జంత్రము 10 డులి 12 కానుక 14 పిడుజు 15 పారు.

**నిలువు :** 1 అంగీరసుడు 2 క్రొలుగంటి 3 వస్త్ర్యము 4 ముద్గలము 5 మురజము 7 తంత్రకారుడు 11 లిపికరుడు 13 కత్తలాని 15 పాపమేపుడు 16 సంగరము 17 ప్రియులము 18 నాగులు 19 కణి.

ప్రయిజులిస్టు 30-11-51 ని పంపబడును.

సూర్య: భేష్, బాగా చెప్పారండీ—

సుబ్బా: సరోజా, గుర్తు వచ్చి పిల్లను వెక్కిరించిందని. మాకీ పాలిటిక్స్ అన్నీ తెలియకపోలేదు. కొస్త నీరూపం చూసి అధికారులు సంభావిస్తున్నారని.

సరోజ: షటప్.

సుబ్బా: మాటలు మిగలవు. మేం తల్చుకొంటే, మినిస్ట్రీ నుంచే తిప్పుకురాగలం.

సూర్య: నిజం బ్రదర్. మీరు ఆ పని చేయగలరు. వాళ్ళతో తగాదా పెట్టుకోకమ్మా, ఎందుకు చిట్టెలుకవు సింహాలతోటే మిటి!

రామ: మేం లేకుండా, పురమందిరానికి ధాన్యం సప్లయి అంటే ఈ ఊళ్లో ఒక గింజ రాలదు, ముందే చెప్తున్నాం జాగ్రత్త.

సరోజ: ఔనండీ మరి పురమందిరం తరఫునే చేస్తామంటున్నారుగా—

రాము: అంటే కావలిస్తే ఆ పేరునే చేస్తాం, కాని మీరంతా ప్రతి దాంట్లోనూ అడ్డు వస్తోంటే మాకు అసలు సాగదు.

కృష్ణ: ఎందుకమ్మాయ్ సరోజా, లేని పోని బగువులు పురమందిరం పేరిట నెత్తి నెత్తుకోవడం—వాళ్ళు చక్కా చూస్తామంటున్నారుగా వదిలేయరాదూ—

సూర్య: ఔను చక్కగా మునుపటిలాగే సాగిపోతుంది, క్లబ్బుకు మరో ఇరవై వేలునిధి చేగుతుంది. శంకరం కంట్రాక్టు పుచ్చుకోవోయ్ మరో బిల్డింగ్ కట్టించవచ్చు.

శంక: నాకెన్నన్ను నా సిమెంటు విషయంలో ధోకా ఏమీ లేదు ..

సరోజ: (నవ్వుతూ) అదీ చూస్తున్నాం మండి. మీ సిమెంటు బజారూ, కృష్ణవేణమ్మగారి, మహిళా మండలి గ్రాంటులూ కూడా అజకు వచ్చాయి. సుబ్బారావుగారూ, రామలింగంగారూ. మీ చెక్కులివిగో, పురసంఘం ఊరి బాగోగులన్నీ తన మీద వేసుకుంది. మీలాంటి వ్యక్తులంతా, అడ్డు తగిలి లాభం లేదు—

రామ: }
సుబ్బా: } మేమూ వెళ్తున్నాం.

సూర్య: బ్రదర్స్ అండ్ సిష్టర్స్ కొంచెం ఆగండి, మిస్ సరోజా మీరు కూడా రావాలి—ఇదిగో సుబ్బారావ్, రామలింగం ఈ బాడ్జి చూశారా.

సుబ్బా: ఆ, ఆ, నువ్వు సెంట్రల్ సి. ఐ. డి వా? ఆరి స్కౌండ్రల్! నన్ను మల్లె తీసులు కూడా అడిగావ్—

రామ: ఆ! ఆ! నువ్వేనా—మా అందరి మీదా రిపోర్టు వ్రాసింది? ఈ సరోజమ్మ క్లబ్‌కి ఊరంతా ధారాదత్తం చెయ్యమని వ్రాయించింది నువ్వేనా, ఆరి రోగ్!

సూర్య: శంకరం, కృష్ణవేణమ్మగారూ మీకు ఇంగ్లీషు తిట్లు రావా యేమిటి. అల్లాపాపం దిగాలు పడి చూస్తున్నారే—

శంక: నువ్వు—నువ్వు—వట్టి—స్వామి ద్రోహిని—

సూర్య: రైట్! అల్లా సంస్కృతంలో తిట్టు. కృష్ణవేణమ్మగారూ—

కృష్ణ: నాతో మాట్లాడకండి—మీ అంత కుచ్చితులతో నాకేం పనిలేదు.

సూర్య: ఉందండీ, ఉంది. కొంచెం కలెక్టరు గారి దగ్గిర దాకా అంతా రండి— సరోజగారూ...

సరోజ: నమస్కారం సూర్యనారాయణగారూ మీరు మా సంఘానికి ఇంత సేవ చేశారని నేను కలలోనైనా అనుకోలేదు. మిమ్మల్ని అపార్థం చేసుకొని ఎందుకూ పనికిరాని బద్ధకస్తులను కొన్నాను— క్షమించండి.

సూర్య: (నవ్వుతూ) క్షమించమని చక్కర లేదండీ, నేను బద్ధకస్తుడనే! అదంతా అఫీషియల్ డ్యూటీలెండి, దానికీ దీనికీ సంబంధం లేదు. కలెక్టరుగారి దగ్గర మన ఈ మిత్రులంతా, ఈ కార్యక్రమం మీ సంఘానికి అప్ప చెప్పటానికి చాలా ఉత్సాహంతో ఉన్నారు. ఏం బ్రదర్స్ అంతేనా—

సుబ్బా: స్కౌండ్రల్—

సూర్య: రైట్! బాయ్, ఒక పేక దస్తా తేరా. అక్కడ మళ్లీ మాకు కాలక్షేపం కాదు—పదండి బ్రదర్స్ అండ్ సిస్టర్స్— రండి చిట్టెలుకగారూ—

సరోజ: (నవ్వుతూ) పదండి సింహం గారూ...... [తెర]

# సగోత్రకులు

(6-వ పేజీ తరువాయి)

వంట వసారా. ఓ రోజున తండ్రి గదిలోంచి వడుతుండగా భార్య లేవలేదు. అది చూచాడు రామం. మామగారొస్తే కోడలు లేచి ఒబ్బిడిగా చిదిగి నిల్చుండడం వాళ్ళ ఊళ్ళో ఆచారం. ఈ ఆచారాలంటే పట్టుదల రామయ్యకి. ఇల్లు చిన్నదవడంవల్ల యిలాంటివి అనుకోకుండా జరగడం, తండ్రి అపార్థం చేసుకుని కష్టపెట్టుకోవడం యిష్టంలేదు రామానికి. అందుకని తండ్రిని పిల్చి చెప్పాడు.

"నేను గుమాస్తాని. యింతకంటే పెద్ద యిల్లు, అద్దెకు తీసుకోలేను. మన యింట్లో అనాదినుంచి వస్తున్న ఆచారాలు నాకు తెలుసు. కాని పరిస్థితులకు తలొగ్గాలి. మీ రొస్తే మీ కోడలు లేవలేదని బాధపడతారు. ఇవి తెలిసో తెలియకో జరుగుతాయి. మీరు కలివిడిగా, గొడవా రభసా లేకుండా ఉంటే, మీరు యిక్కడున్నాళ్లున్నా నాకిష్టమే."

మారు చెప్పలేదు రామయ్య.

నెల తిరిగేటప్పటికల్లా గ్రామం చేరుకున్నాడు రామయ్య.

"ఏం బాబూ—అప్పుడే తిరిగొచ్చారు, రెండుమూడు నెల్లుంటా నన్నారుగదండీ" అన్నాడు పాలేరు భీమన్న.

"ఇంటిదుంటే నే నెక్కడ తిరిగినా బాధుండదు. ఆ అదృష్టం నాకు లేకపోయిందిరా భీమన్నా ఏ నాటికయినా ఈ ఘటం యిక్కడె మారవలసిందేగదా. చూశొచ్చాను మా వాళ్ల నందరినీ—చాలు." అన్నాడు రామయ్య................

దార్థక్యం...మంచాన పడ్డాడు. మూడేళ్ల తరువాత గుటుక్కుమంది రామయ్య ప్రాణి కొడుకు లెవర్నీ పిలవకుండానే. ఊళ్ళో తలొకచెయ్యి వేసింది పాడె లేవడానికి. దినానికి జేరి సొరుగులు వెతికారు కొడుకులు.

అంతా స్వార్జితం......చిన్నకొడుకిక్క వ్రాసి ఉంది.

భగ్గుమన్నారు పెద్దవాళ్లిద్దరూను. ★

